క్లుప్తంగా

నేడు నేలటూరులో ఎమ్మెల్సీ తోట పర్యటన

కపిలేశ్వరపురం: మండలంలోని నేలటూరులో గురువారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పర్యటించనున్నట్టు ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, సర్పంచ్ కుక్కల వీరన్న, ఎంపీటీసీ సభ్యురాలు రుద్రాక్షుల వీరగౌరీకుమారి, ఉప సర్పంచ్ శనక్కాయల దొరబాబు తెలిపారు. గడప గడపకూ మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన డా.బీఆర్ అంబేద్కర్ మినీ కమ్యూనిటీ హాల్‌ను, అంబేద్కర్ విగ్రహాలకు నూతనంగా నిర్మించిన మూడు మందిరాలను ఎమ్మెల్సీ ప్రారంభించనున్నట్టు వారు తెలిపారు.

కనీస వేతనం చెల్లించాలని అంగన్‌వాడీల సమ్మె


మోకాళ్ల మీద నిల్చొని నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

రామచంద్రపురం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూకల బలరాం, అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి ఎం.దుర్గ, వి.వీరలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటల నుంచి మున్సిపల్ కార్యాలయాల ఎదురుగా అంగన్వాడీల రెండో రోజు నిరవధిక సమ్మె ప్రారంభమైంది. ఈ సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ నాయకుడు గోపాలరావు ప్రారంభించారు. తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మోకాళ్ల మీద నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెని ఉద్దేశించి సీఐటీయూ నాయకులు గోపాలరావు, పి.రాము, మున్సిపల్ నాయకులు పాల్గొని ప్రసంగించారు. సమ్మెలో అంగనవాడీ జిల్లా మెంబర్ వాసంశెట్టి సూర్యకుమారి, మండల అధ్యక్షులు కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ పరిధిలో రేపు శుక్రవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ శీలం యేసురాజు బుధవారం తెలిపారు. ఏపీఈపీడీసీఎల్ రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వై.విజయానంద్ ఆదేశాల మేరకు ద్రాక్షారామ సబ్ స్టేషన్‌కు చేపడుతున్న మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. ద్రాక్షారామ, తోటపేట, అన్నాయిపేట, వేగాయమ్మపేట, వెంకటాయపాలెం, వెలంపాలెం, నెలపర్తిపాడు, జగన్నాయకులపాలెం, తాళ్లపాలెం, వెల్ల, వెల్లసావరం, ఏరుపల్లి, కందులపాలెం, హసన్‌బాద, ఉండూరు, కాపవరం, తాడిపల్లి గ్రామాల్లో జరుగనున్న అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

అయ్యప్పస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ తోట

కపిలేశ్వరపురం: మండలంలోని కోరుమిల్లిలోని అయ్యప్ప స్వామిని బుధవారం ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దర్శించుకున్నారు. అయ్యప్ప మాలధారణలో స్వామి సేవలో తరించారు. సహ మాలధారులతో కలిసి భిక్ష స్వీకరించారు. గ్రామంలోని అయ్యప్పమాలధారులు నిర్వహించిన స్వామి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్సీ తోట తనయుడు పృథ్వీరాజ్ హాజరయ్యారు.

ఆలయాల హుండీ ఆదాయం లెక్కింపు

బిక్కవోలు: స్థానిక ప్రాచీన ఆలయాల హుండీల ఆదాయాన్ని లెక్కించినట్లు ఈవో రాంబాబురెడ్డి బుధవారం తెలిపారు. బిక్కవోలు లక్ష్మీ గణపతి ఆలయ హుండీ ద్వారా రూ.9,65,252, అన్నదానం హుండీ నుంచి రూ.1,09,871 వచ్చిందన్నారు. గోలింగేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కించగా రూ.2,93,547 వచ్చిందన్నారు.

మాచవరంలో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ


అంబేడ్కర్ విగ్రహానికి పేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి తదితరులు

రాయవరం: రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం మాచవరం గ్రామంలో ఘనంగా ఆవిష్కరించారు. గ్రామంలో అంబేడ్కర్ యువజన సంఘం, గ్రామ దళిత పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కత్తుల సీతామహాలక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ అంబేడ్కర్ అడుగుజాడల్లో అందరూ ముందుకు సాగాలన్నారు. దళిత యువకులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను హర్షకుమార్, సర్పంచ్ సీతామహాలక్ష్మి కట్ చేశారు. కార్యక్రమంలో లొల్ల సర్పంచ్ చాట్రాతి జానకిరాంబాబు, ఎంపీటీసీలు మాజీ సభ్యుడు కత్తుల అప్పారావు, కోట వెంకట్రావు, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు, దళిత పెద్దలు పాల్గొన్నారు.

క్రీడా సంబరం ఆరంభం

- రేపటి నుంచి 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు
- ఫిబ్రవరి 3 వరకూ వివిధ దశల్లో నిర్వహణ
- క్షేత్ర స్థాయికి చేరిన క్రీడా పరికరాలు
- సచివాలయ పరిధిలో పూర్తయిన ఏర్పాట్లు
- విజేత జట్లకు రూ. 5 వేల నుంచి రూ.5 లక్షల వరకూ నగదు బహుమతులు


క్రీడా పరికరాలను అందజేస్తున్న ఎంపీడీఓ రామకృష్ణారెడ్డి

కపిలేశ్వరపురం: యువత అంటే వెకిలి వేషాలు వేసే వారనుకుంటే పొరబాటే.. అవకాశాలు రావాలే కాని ఆట పాటల్లో ప్రతిభా పాటవాలను ప్రదర్శించేందుకు ఉరకలు వేస్తారు. అదే నిరూపితమైంది ప్రస్తుత ప్రభుత్వ పాలనలో శుక్రవారం నుంచి 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీలు ప్రారంభం అవుతున్నాయి. సచివాలయ పరిధి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ క్రీడా పోటీలు నిర్వహించాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయానికి మద్దతుగా నియోజకవర్గంలో వేలాది మంది యువతీ యువకులు ముందుకొచ్చారు. ప్రతి సచివాలయంలో ప్రారంభం కానున్న క్రీడా సంబరాలకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

రెండు నియోజకవర్గాల్లో ఆటలిలా...

మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని 120 గ్రామాల పరిధిలోని 157 సచివాలయాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తారు. మండపేట మున్సిపాలిటీ లోని 29 వార్డుల పరిధిలోను 17 వార్డు, 12 రూరల్ గ్రామాల్లోను, 23 సచివాలయాలు, 19 గ్రామాలున్న కపిలేశ్వరపురం మండలంలోని 20, 12 గ్రామాలున్న రాయవరం మండలంలో 19, రామచంద్రపురం మున్సిపాలిటీలో 12, రూరల్ గ్రామాల్లో 20, కె.గంగవరం మండలంలో 23, కాజులూరు మండలంలో 23 సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు జరగనున్నాయి. కపిలేశ్వరపురం మండలంలో 3,238 మంది యువకులు, 1,547 మంది యువతులు, మొత్తం 4,785 మంది క్రీడాకారులు ఆడనున్నారు.

పోటీలు నిర్వహణ ఇలా...

15 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులను సచివాలయం పరిధిలోని క్రీడా పోటీలకు ఆహ్వానించింది. వలంటీర్, పంచాయతీ, విద్యా శాఖల సిబ్బంది సంబంధిత క్రీడాకారుల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. నవంబర్ 27 నుంచి ఈ నెల 14 వరకూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. సచివాలయ స్థాయిలో పోటీలు ముగిశాక విజేతలతో మండల స్థాయిలోనూ, తర్వాత జిల్లా స్థాయిలోనూ, చివరగా రాష్ట్ర స్థాయిలోనూ పోటీలు కొనసాగనున్నాయి.

క్రీడా పరికరాలు సిద్ధం..

క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలను నిర్వహిస్తుండగా వాటికి సంబంధించిన క్రీడా పరికరాలను క్షేత్ర స్థాయిలోని సచివాలయాలకు చేరవేశారు. క్రీడాకారులకు 'ఆడుదాం ఆంధ్ర' లోగో ఉన్న ప్రత్యేక దుస్తులను అందజేయనున్నారు. ఒక్కో సచివాలయానికి వాలీబాల్, నెట్, బ్యాడ్మింటన్ ర్యాకెట్, షటిల్ బ్యాట్, క్రికెట్ కిట్లు, టెన్నికాయిట్ రింగ్‌లను అందజేశారు.

బహుమతులిలా..

క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో ఆటలకు నియోజకవర్గ స్థాయి పోటీలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.35 వేలు, ద్వితీయ స్థానానికి రూ.15 వేలు, తృతీయ స్థానానికి రూ.5 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.60 వేలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు రూ.30 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.5 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.3 లక్షలు, తృతీయ స్థానానికి రూ.2 లక్షలు బహుమతిగా ఇవ్వనున్నారు.

బ్యాడ్మింటన్ విభాగంలో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.20 వేలు, ద్వితీయ స్థానానికి రూ.10 వేలు, తృతీయ స్థానానికి రూ.6 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. జిల్లా స్థాయి పోటీలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.35 వేలు, ద్వితీయ స్థానానికి రూ.20 వేలు, తృతీయ స్థానానికి రూ.10 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు. రాష్ట్రస్థాయి పోటీలో ప్రథమ స్థానం పొందిన జట్టుకు రూ.2 లక్షలు, ద్వితీయ స్థానానికి రూ.లక్ష, తృతీయ స్థానానికి రూ.50 వేలు బహుమతిగా ఇవ్వనున్నారు.

యువతలో ఆసక్తి కనిపిస్తోంది



'ఆడుదాం ఆంధ్ర' క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు యువత ముందుకొస్తున్నారు. ఆధునిక రోజుల్లో సైతం క్రీడలపై ఆసక్తి చూపుతున్నారు. సచివాలయాల పరిధిలో పోటీల నిర్వహణకు ఏర్పాట్లు చేశాం. క్రీడల ప్రక్రియ ముగిసే వరకూ నిర్వాహక యంత్రాంగమంతా సమన్వయంతో కొనసాగాల్సిన విషయాన్ని నొక్కి చెప్పాం.

– ఎం.రామకృష్ణారెడ్డి, ఎంపీడీఓ, కపిలేశ్వరపురం

పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి


ద్రాక్షారామలో పీడీఎస్‌యూ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిద్ధూ

రామచంద్రపురం రూరల్: ఈ నెల 15, 16, 17 తేదీల్లో నెల్లూరులో నిర్వహించనున్న పీడీఎస్‌యూ 23వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు బి.సిద్ధూ బుధవారం పిలుపునిచ్చారు. ద్రాక్షారామ శ్రీనివాస శైల ఐటీఐ ఆవరణలో విద్యార్థులతో కలసి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్ధూ మాట్లాడుతూ ఈ నెల 15 న నెల్లూరులో విద్యార్థి ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. అనంతరం డాక్టర్ చాగంటి భాస్కరరావు ప్రాంగణంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధాన వక్తగా ఉమ్మడి ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు. 16, 17 తేదీల్లో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ప్రతినిధుల సభ జరుగుతుందన్నారు. పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.పరశురాం తదితరులు పాల్గొంటారన్నారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు యు.గనిరాజు అధ్యక్షతన జరుగుతున్న ఈ మహా సభల్లో సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ జి.హరిగోపాల్ ప్రారంభ ఉపన్యాసం చేస్తారని తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రెండో రోజూ కొనసాగిన సమ్మె


ప్రధాన తపాలా కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

రామచంద్రపురం: గ్రామీణ తపాలా ఉద్యోగుల దేశవ్యాప్త నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకుంది. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఏర్పాటైన నిరాహార దీక్ష శిబిరాన్ని సీపీఐ కార్యదర్శి కామ్రేడ్ పెద్దిరెడ్డి రాము ప్రారంభించారు. తమ డిమాండ్లకు మద్దతుగా నినాదాలు చేశారు. రిటైర్డ్ తపాలా ఉద్యోగులు బీఆర్ గంగాధరం, టి.పుల్లేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు బి.తారకేశ్వరరావు, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గురప్రతి రాజు, వడ్డాది సత్యనారాయణ సహాయ కార్యదర్శి అమ్ములు మాచరయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు దుర్గ తదితరులు దీక్షా శిబిరానికి విచ్చేసి తమ మద్దతు ప్రకటించారు. స్థానిక హెడ్ పోస్టాఫీస్ సిబ్బంది హెడ్ పోస్టుమాస్టర్ కె.విఠల్ నాథ్, ఎల్‌వీ నాగేంద్రబాబుల ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న ఉద్యోగులకు తమ మద్దతు, సంఘీభావాన్ని తెలిపారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు సమ్మెను కొనసాగిస్తామని పోస్టల్ ఉద్యోగ సంఘ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు వైస్ స్వర్ణస్‌రాజు, ఎస్‌వీవీ మునీశ్వరరావు, వై.కామేశ్వరి తెలిపారు. ఈ సభలో తపాలా ఉద్యోగ సంఘం సీనియర్ నాయకులు వి.వీరయ్యచౌదరి, జి.రామకృష్ణ చౌదరి, పెంకె గణేష్‌కుమార్, సిహెచ్ ప్రశాంత్, తదితరులు ఉద్యోగుల సమ్మె ఆవశ్యకతను వివరిస్తూ ప్రసంగించారు.

పేదల సంక్షేమానికి సీఎం జగన్ కృషి


ఏడిద సావరంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరిస్తున్న నాయకులు


వెంటూరులో డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న సర్పంచ్, ఏఎంసీ చైర్మన్, జెడ్పీటీసీ, ఎంపీపీ

కపిలేశ్వరపురం (మండపేట): సామాన్యుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని మండపేట మండలం ఏడిద సావరంలో బుధవారం నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో పాల్గొన్న వక్తలన్నారు. 4వ సచివాలయం పరిధిలోని పేదలకు అందించిన సంక్షేమ వివరాలను గ్రామ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు వివరించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కురుపూడి భవాని, వైస్ ఎంపీపీ పసుమర్తి నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చొల్లంగి రామారావు, పట్నాల నాగబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు కుడుపూడి రాంబాబు , పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పలివెల సుధాకర్, వార్డు సభ్యులు వాసిరెడ్డి అర్జున్, ఉమా రామకృష్ణ, నాయకులు వల్లూరి రామకృష్ణ, బేత వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం మండలం టేకి సచివాలయం-1లో నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల నాగమణి, ఎంపీటీసీ సభ్యురాలు ఉమ్మిడిశెట్టి వీరవేణి, సాగునీటి సలహా మండలి సభ్యుడు మేడిశెట్టి దుర్గారావు మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ గృహ సారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలు సురక్షితం

రాయవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో రాష్ట్ర ప్రజలంతా సురక్షితంగా ఉన్నారని మండపేట ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యురాలు నల్లమిల్లి మంగతాయారు, ఎంపీపీ నౌడు వెంకటరమణ పేర్కొన్నారు. వెంటూరులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ వాసంశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, మంగతాయారు, వెంకటరమణలు మాట్లాడుతూ అర్హతే కొలమానంగా రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న ప్రభుత్వం దేశంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రమేనన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో గ్రామంలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన డిజిటల్ బోర్డును సర్పంచ్ వెంకట్రావు తదితరులు ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నున్న కృష్ణప్రదీప్, వైస్ ఎంపీపీ గుబ్బల సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ సభ్యుడు వాసంశెట్టి విజయకుమార్, మాజీ సర్పంచ్ వాసంశెట్టి వెంకట్రావు, మండల సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చిన సీఎంని మళ్లీ గెలిపించుకోవాలి


యర్రపోతవరంలో అభివృద్ధి, సంక్షేమ వివరాల బోర్డులు ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు

రామచంద్రపురం రూరల్: దేశ చరిత్రలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మనమంతా తిరిగి గెలిపించుకోవాలని కె.గంగవరం మండల ఎంపీపీ పంపన నాగమణి అన్నారు. మండలంలోని యర్రపోతవరంలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పిల్లి రాంబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నాగమణి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో గ్రామస్తులకు చేకూరిన సంక్షేమ లబ్ధిని, గ్రామంలో జరిగిన అభివృద్ధిని గణాంకాలతో సహా వివరించారు. ఆ వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలసి పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తుల ఇళ్లకు వెళ్లి పేదల సంక్షేమం కోసం మళ్లీ జగనే సీఎం ఎందుకు కావాలో గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ తోకల శ్రీనివాసు, వైస్ ఎంపీపీ దూడల నాగేశ్వరరావు, మండల పరిషత్ విప్ కొప్పిశెట్టి లక్ష్మణ్, గ్రామ ఉప సర్పంచ్ మణిబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు బత్తుల అప్పారావు, ఈఓపీఆర్డీ నాగేంద్ర, సచివాలయ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలీసులను అభినందించిన మంత్రి


భీమేశ్వరాలయ ఈఓ తారకేశ్వరరావు, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ తదితరులు

రామచంద్రపురం రూరల్: కార్తిక మాసం నెలరోజులతో పాటు ప్రముఖ శైవ క్షేత్రమైన ద్రాక్షారామ మాణిక్యాంబా సమేత భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు విశేషమైన సేవలందించిన ఆలయ ఈఓ పితాని తారకేశ్వరరావు, రామచంద్రపురం డివిజన్ పోలీస్ సిబ్బందిని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మంగళవారం రాత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్తిక మాసం చివరి మంగళవారం భీమేశ్వరాలయ ప్రాంగణంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్తిక దీపారాధనలో మంత్రి వేణు పాల్గొన్న సందర్భంగా ఆలయ ఈఓతో పాటు లక్షలాది మంది భక్తులు విచ్చేసిన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు చేసిన రామచంద్రపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్, సీఐలు వి.దుర్గారావు, కె. శ్రీధర్, ఎస్సైలు డి.సురేష్‌బాబు, సురేంద్ర, షేక్ జానీ బాషా, శివకృష్ణ, నరేశ్‌లకు జ్ఞాపికలు అందజేసి కండువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు అనిశెట్టి రామకృష్ణ, వైస్ ఎంపీపీ శాకా చంద్రశేఖరసూర్యప్రకాశ్, ప్రసన్నాంజనేయ బాలభక్త సమాజం సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలు భవిష్యత్తుకు బాట వేస్తాయి


మండపేట పట్టణంలో క్రీడా కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ తోట

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- 'ఆడుదాం ఆంధ్ర' క్రీడా కిట్ల పంపిణీ

కపిలేశ్వరపురం (మండపేట): క్రీడలు యువత భవిష్యత్తుకు బాట వేస్తాయని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. పట్టణంలోని 14 వార్డు సచివాలయాల పరిధిలోని కార్యదర్శులకు బుధవారం మండపేట మున్సిపల్ కార్యాలయంలో ఆయన క్రీడా కిట్లు పంపిణీ చేశారు. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ టి.రామ్‌కుమార్, షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఆలీఖాన్ బాబా, ఏఎంసీ డైరెక్టర్ కొప్పిరెడ్డి పద్మావతి, జేసీఎస్ పట్టణ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, కౌన్సిలర్లు చిట్టూరి సతీష్‌శెట్టి కల్యాణి, గ్రంధి శ్రీనివాస్, నీలం దుర్గా, మొండి భవాని, నాయకులు జొన్నపల్లి సత్తిబాబు పాల్గొన్నారు.

వైభవంగా పోలి స్వర్గం దీపోత్సవం

కార్తికం చివరి రోజు కిటకిటలాడిన శివాలయాలు


రాయవరం మండలం సోమేశ్వరంలో పోలి దీపాల పూజలు చేస్తున్న భక్తులు

రాయవరం: కార్తిక మాసం పొడవునా పరమ శివునికి పూజలు చేసిన భక్తులు కార్తికానికి వీడ్కోలు పలికారు. కార్తిక మాసం చివరి రోజైన బుధవారం వేకువ జామున పోలి స్వర్గం దీపోత్సవం నిర్వహించారు. పోలిస్వర్గం రోజు దీపాలు వెలిగిస్తే స్వర్గానికి వెళతారనేది పురాణగాథ. మండలంలోని రాయవరం, మాచవరం, సోమేశ్వరం, చెల్లూరు, వెంటూరు, నదురుబాద, కూర్మాపురం, కురకాళ్లపల్లి, వెదురుపాక తదితర గ్రామాల మహిళలు వేకువ జామునే సమీప జలాశయాలకు వద్దకు వెళ్లగా, పురోహితులు మహిళలతో సామూహిక పూజలు చేయించారు. పూజల అనంతరం అరటి డొప్పల్లో దీపాలను ఉంచి వాటిని గంగమ్మ ఒడిలో వదిలి నమస్కరించారు. అనంతరం శివాలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలు శివాలయాలు వేకువజాము నుంచి భక్తులతో కిటకిటలాడాయి.

65 మందికి 'ఉజ్వల్' గ్యాస్ కనెక్షన్ల పంపిణీ


అర్తమూరులో గ్యాస్ కనెక్షన్లను అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

కపిలేశ్వరపురం (మండపేట): ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండపేట మండలం అర్తమూరు సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయ భాస్కరరెడ్డి దంపతులు అన్నారు. ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన కింద గ్రామంలోని 65 మంది మహిళలకు మంజూరైన ఉచిత గ్యాస్ కనెక్షన్లను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు మండ సుమలత, వైఎస్సార్ సీపీ యువజన విభాగం నేత గొలుగూరి సందీప్‌రెడ్డి, పార్టీ నాయకులు నల్లమిల్లి పద్దారెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, మండ నాగిరెడ్డి, కొవ్వూరి వెంకటరెడ్డి, తేతలి భూపతిరెడ్డి, కర్రి వెంకటరెడ్డి, తాడి రామారెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో వన మహోత్సవం



మండపేట డిగ్రీ కళాశాలలో మొక్క నాటుతున్న అధ్యాపకులు

కపిలేశ్వరపురం (మండపేట): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పర్యావరణ హితంగా మెరుగు పరుస్తున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీకే శ్రీనివాసరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ డాక్టర్ నెహ్రూ నాయక్ పర్యవేక్షణలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. 200 కొబ్బరి మొక్కలను నాటేందుకు సన్నద్ధం అయ్యామని ప్రిన్సిపాల్ అన్నారు. కళాశాల రేడియో మాధ్యమం ద్వారా పర్యావరణ పరిరక్షణ అంశాలను ప్రస్తావిస్తూ చెట్లను సంరక్షించే కార్యాచరణకు పూనుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు డాక్టర్ మధుకుమార్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

వీఆర్వోపై దాడికి నిరసన


కపిలేశ్వరపురం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న వీఆర్వోలు

కపిలేశ్వరపురం: అంబాజీపేట మండలం ముక్కామల వీఆర్వో పార్థసారథిపై దాడి చేయడం హేయమైన చర్య అని ఏపీ విలేజ్ రెవెన్యూ అధికారుల అసోసియేషన్ కపిలేశ్వరపురం మండల నాయకులు ఖండించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వీఆర్వోపై దాడికి పాల్పడిన బండారు మల్లిబాబును చట్ట పరిధిలో శిక్షించాలని కోరుతూ వీఆర్వోలు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి మల్లేష్, మండల శాఖ అధ్యక్షుడు కె.స్వామినాయుడు మాట్లాడుతూ దాడుల సంస్కృతి సరైంది కాదన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు పెద్దింశెట్టి నాగమణి, ప్రసాద్, ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి సేవలు మెరుగుపరచాలి

కపిలేశ్వరపురం (మండపేట): మండపేట మండలం ద్వారపూడి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచాలని బీజేపీ మండపేట నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సాయికుమార్, కో- కన్వీనర్ కంకటాల మురళీకృష్ణ కోరారు. ఈ మేరకు జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్‌కు వినతిపత్రాన్ని అందజేశామన్నారు. వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో రాత్రి సమయంలో వైద్యులు అందుబాటులో ఉండడం లేదన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, రూరల్ కమిటీ అధ్యక్షుడు రాయి వీర్రాజు, పట్టణ శాఖ అధ్యక్షుడు మద్దుల సుబ్బారావు, కిసాన్ మోర్చా జిల్లా నాయకుడు రావూరి బాబురావు, జిల్లా సీనియర్ నాయకులు వల్లభనేని రవీంద్రబాబు పాల్గొన్నారు.